# పాడేరు లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ. వి. ఎన్.మాధవ్ సారధ్యం పర్యటన విజవంతం

## తోకరాయి గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ నడిగట్ల రాజు

● దారకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని గ్రామస్థుల విజ్ఞప్తి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీ పరిధిలో గల తోక రాయి గ్రామాన్ని సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

గత సంవత్సరం సెప్టెంబరు నెలలో వచ్చిన తీవ్ర తుపాను కారణంగా భారీ నష్టం చవిచూసిన దారకొండ పంచాయతీ పరిధిలోని తోకరాయి, నిమ్మచెట్టు గ్రామాల్లో పునరావాసం కల్పించి, ఆర్థిక సాయాన్ని అందించాలంటూ గ్రామ సర్పంచ్ నడిగట్ల రాజు సబ్ కలెక్టర్ సౌర్య మన్ పటేల్ కి వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తోకరాయి, కమ్మరితోట, కొంగపాకల, డి. కొత్తూరు, పెటిరై గ్రామాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నదని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాల్సిందిగా కోరారు. అలాగే తుపాను ప్రభావంతో పూర్తిగా దెబ్బతిన్న చిన్నగంగవరం, నిమ్మచెట్టు బ్రిడ్జిలను వెంటనే పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా,ఆర్ వి నగర్ నుండి పాలగెడ్డ వరకు ప్రధాన రహదారి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.సీలేరు విద్యుత్ కేంద్రం నుండి దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల, గాలికొండ, అమ్మవారి దారకొండ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.ముఖ్యంగా, దారకొండ, గుమ్మిరేవుల, సీలేరు, దుప్పులవాడ, గాలికొండ, అమ్మవారి ధారకొండ పంచాయతీలను కలుపుకొని దారకొండను మండలకేంద్రంగా ప్రకటించాలని సర్పంచ్ నడిగట్ల రాజు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు,ఎంపిటిసి మాడి రామన్న,వీఆర్ఓ సత్యనారాయణతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చాపరాయి జలవిహారి లో వాహనాల పార్కింగ్ కు పాట నిర్వహించాలి.



**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 21:**పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం లో వాహనాల పా ర్కింగ్ టికెట్ వసూళ్లకు టెండర్ పాట నిర్వహించాలని వైసీపీ పోతంగి పంచాయతీ అధ్యక్షుడు కె విజయదశమి డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో చాపరాయి జలపాతం పర్యాటకుల ప్రవేశ రుసుములకు టెండర్ పాట నిర్వహించడం వల్ల పంచాయతీకి నిధులు వచ్చేదని చెప్పారు. ఐటిడిఏ తీసుకోవడం వల్ల పంచాయితీకి నిధులు రావడంలేదని. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చాపరాయి జలపాతంలో వాహనాల పార్కింగ్ వసూళ్లకు టెండర్ పాట నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పుష్ప స్టయిల్లో గంజాయి స్మగ్లర్ల కొత్త వ్యూహం

### భగ్నం చేసిన నర్సీపట్నం పోలీసులు



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 21) :**సినిమా స్టైల్లో డ్రైవర్ సీటు కింద రహస్య అర సృష్టించి గంజాయి స్మగ్లర్లు కొత్త ట్రిక్‌తో ప్రయత్నించినా, నర్సీపట్నం పోలీసులు వారి ప్లాన్‌ను చిత్తు చేశారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మీడియా సమావేశంలో డీఎస్పీ పి. శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జిల్లా నుండి కర్ణాటకకు గంజాయి రవాణా అవుతుందనే స్పష్టమైన సమాచారం ఆధారంగా నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ, రూరల్ ఎస్ఐ పి. రాజారావు, గొలుగొండ ఎస్ఐ రామారావు బృందం రిట్టవాణిపాలెం వద్ద వాహనాలను తనిఖీ చేశారు.

ఈ క్రమంలో ఏపీ 28 ఏజెడ్ 1635, కేఏ 19 ఎంక్యు 3648 నెంబర్లు కలిగిన కార్లను శోధించగా, ఎవరికీ ఎటువంటి అనుమానం రాకుండా డ్రైవర్ సీటు కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గూఢ అరణంలో 60 కిలోల గంజాయి బయటపడింది. ఈ స్మగ్లింగ్ ముఠాకు చెందిన ప్రధాన నిందితులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మహమ్మద్ నిజాముద్దీన్, సంతోష్, నయీం, సిద్ధేష్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చెందిన వంతల బుజ్జిబాబు, వంతల కార్తీకేయ, ఒడిశాకు చెందిన హరిఖరతో పాటు పైలట్‌గా వ్యవహరించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

పట్టుబడిన రెండు కార్లు, ఒక బైక్ కలిపి మొత్తం ఆస్తి విలువ సుమారు రూ. 36 లక్షలుగా ఉందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ

గంజాయి స్మగ్లర్లు ఎంతటి కొత్త మార్గాలను అవలంబించినా, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతాయి అని స్పష్టం చేశారు.





గిరిజనులకు అత్యుత్తమ స్థానం ఇచ్చిన పార్టీ బిజెపి పి. వి. ఎన్. మాధవ్

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 21:** రాష్ట్ర అధ్యక్షుడిగా చేపట్టిన తర్వాత సారథ్యం అనే కార్యక్రమానికి మొదటిసారి వచ్చిన ఆయనకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. సారాధ్యం కార్యక్రమంలో ముందుగా గిరిజన విప్లవ వీరులు గాం గంటం దొర. అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించిచారు. గిరిజనుల ఆరాధ్య దైవం మొదకొండమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి గుడినుండి వందలమంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మీడియతో మాట్లాతు కొత్తగా ఏర్పడిన జిల్లా కు అల్లూరి పేరు పెట్టాలని ముందుగా మేమే కోరం ఆ కళా సహకారమైంది..అల్లూరి సీతారామరాజు గిరిజనులతో కలిసి బ్రిటిష్ వారితో అనితరసాధ్యమైన పోరాటం చేశారు. గిరిజనులకు నిత్యస్ఫూర్తి ప్రధాత అల్లూరి.. తో పాటు గిరిజనులను ఏకతాటిపై తీసుకోచ్చిన ఘనత గాం ఘంటందొర గారిది ఆయన నెత్రుత్యం లో గిరిజన పోరాటాయేధులు అనేక మంది పోరాటాలు చేశారు.విప్లవం అణిచివేత లో భాగంగా బ్రిటీష్ వారు సుమారు 236మంది విప్లవ కారులని అరెస్ట్ చేశారురాని వీరిలో 14 మందిని అతిక్రూరంగా కాలపని అనే జైల్ లో పెట్టి చిత్రహింశాలకు గురిచేశారు. వీరిలో అల్లూరి ఒక్కరు తప్ప మిగత వారు గిరిజనులని ప్రపంచానికి తెలియదన్న విషయం నేటితారాలు తెలుసుకోవాలి.దేశ స్వతంత్ర కోసం పోరాటం చేసిన వీరుల్లో గంటం దొర తోపాటు మల్లు దొర పండుపడల్. మగ్రి కామయ్య, బిర్స ముండా లాంటి వీరులు ఎంతోమంది స్వాతంత్రం కోసం అమరులయ్యారు.అందుకే ఆ ఉద్యమకారుల స్ఫూర్తితో అల్లూరి.. జిల్లా నుండి సారథ్యం కార్యక్రమం ప్రారంభించే ముందు గిరిజన విప్లవీరు లను స్మరించుకుని ముందుకు సాగుదామనే ముఖ్య ఉద్దేశంతోనే ఆ మహనీయులను నివాళులు అర్పించి ప్రారంభించమని తెలియజేశారు. గిరిజనులకు అన్నివిధాలా సంక్షేమ. అభివృద్ధి ఫలాలు అందేలా బిజెపి చర్యలతీసుకుంటుంది . అందులో భాగంగానే దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ము ను రాష్ట్ర పతిని చేసి గిరిజనుల స్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాం. గిరిజనులకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపినే నాని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి సంఘటన మంత్రి మధుకర్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తపన చౌదరి. దయాకర్ రెడ్డి. జాతీయ కౌన్సిల్ సభ్యులు కురుస ఉమామహేశ్వరరావు. ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు. మటన్ శాంత కుమారి శాంత కుమారి. జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 21**:రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పాడేరు పర్యటన సందర్భంగా జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్యతో కలిసి జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాధవ్‌కు దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గూడెం కొత్త వీధి మండల అభివృద్ధిపై దృష్టిసారించి, ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మండల ప్రజల అభివృద్ధి, సౌకర్యాల పెంపునకు కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని అందించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆరు పంచాయతీల ప్రజల డిమాండ్



ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు వినతిపత్రం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గల దారకొండ గ్రామాన్ని కొత్త మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఐదు పంచాయతీల ప్రజలు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రాన్ని అందజేశారు. పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. దారకొండ, గాలికొండ, గుమ్మిరేవుల, సీలేరు, దుప్పులవాడ, అమ్మవారి దారకొండ పంచాయతీల ప్రజలు కలిసి ఈ వినతిని తెలియజేశారు. ప్రస్తుతం గూడెం కొత్త వీధి మండల కేంద్రంగా ఉన్నదని, అక్కడికి చేరాలంటే సుమారు 50-60 కిలోమీటర్ల దూరం ఘాటి మార్గంలో ప్రయాణించాల్సి వస్తోందని వారు పేర్కొన్నారు. ఈ మార్గంలో రవాణా, రహదారి సౌకర్యాల లోపం వల్ల ప్రజలు ఆరోగ్య సేవలు, విద్య, ప్రభుత్వ కార్యాలయాల పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.దారకొండను మండల కేంద్రంగా ప్రకటిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారి మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ దుర్గో, గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ, దుప్పులవాడ సర్పంచ్ కుమారి, టీడీపీఎస్ సి సెల్‌కి చెందిన రాము, జనసేన పార్టీకి చెందిన బాలు, సిపిఐ నాయకులు విష్ణుమూర్తి, పిసా కార్యదర్శులు మార్క్ రాజు, ధర్మ రాంబాబు, జగన్, బీజేపీకి చెందిన ముంది తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ వినతిపత్రాలను డిఆర్ డి ఓ పద్మాలత, ఐటీడీఏ పీఓ అభిషేక్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, మాజీ టీడీపీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, జిల్లా పోలీసు ఎస్పీ కార్యాలయాలకూ సమర్పించారు.

## ఉపాధి కూలీ కనీస వేతనం రూ.300 వచ్చేలా చూడండి



సిబ్బందికి పిడి విద్యాసాగర్ సూచన

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 21 :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిచేసే వారికి కనీస వేతనం రూ.300 వచ్చేలా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిడి విద్యాసాగర్ మాట్లాడుతూ... మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న పనులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధి కూలీలుకు 307రూపాయులకు గల టాస్క్ ఇచ్చి, కనీస వేతనం 300 వచ్చేలా పని చేయించాలని సిబ్బందికి సూచించారు. అలాగే మండలంలో జరిగిన పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాదరావు, ఏపీ డి సీతయ్య, ఏపీవోలు అప్పలరాజు, రాజవొమ్మంగి ఏ పీ ఓ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర పంటలతో రైతుల కు అధిక ఆదాయం.



జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్,ప్రహరాజ్.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 21.పెన్ పవర్.**మండలంలోని చిన గీసాడ పంచాయతీ గద్రజోల గ్రామంలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో,జట్టు సంస్థ పర్యవేక్షణలో అమలు జరుగుతున్నపలు కార్యక్రమాలను జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్ మరియు బడి నుండి పొలంబడి సిలబస్ కన్సల్టెంట్,తుంబలి శివాజీ కలిసి రైతు,కిల్లక సీతారాం అంతర పంటల క్షేత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండ్ల తోటల్లో అంతర పంటలుగా పసుపు,అల్లం,పైనాపిల్,రాగులు,కర్రపెండలం,జొన్న,కంది, తీగజాతులు,ఆకు కూరగాయలు మొదలగునవి వేసుకోవడం వలన ప్రధాన పంట ఆదాయంతో పాటు,అంతర పంటలు ఆదాయం కూడా అదనంగా రైతులకు లభిస్తుందన్నారు.శ్రీ రాగి వేసుకోవడం వలన తక్కువ ఖర్చుతో సంపూర్ణ పోషకాలు లభ్యమవుతాయి అన్నారు.రైతులు ఏడాది పొడవునా భూమిని కప్పి ఉంచే విధంగా పలు పంటలు, మిశ్రమ పంటలు వేసుకోవడం వలన మొక్కలలో వైవిధ్యం పెంపొందించడంతోపాటు పర్యావరణాన్ని కాపాడడం,మిత్ర పురుగులు వృద్ధి చెందడం జరుగుతుందన్నారు.ఈ విధంగా చేయడం వలన నిరంతర పంటలు,రైతులకు మంచి ఆదాయం సాధించడానికి అవకాశం కలుగుతుందన్నారు.ప్రతి రైతు కిచెన్ గార్డెన్లు వేసుకోవడం వలన కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుల భీమారావు,సీతారాం,కో-ఆర్డినేటర్,ఎం.గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ రవాణా కేసులో4గురుకి 10 సం.లు కఠిన కారాగార శిక్ష

**జరిమానా కట్టని యెడల వారికి 30 నెలలు సాధారణ జైలు**

**అనకాపల్లి (చీడికాడ), పెన్ పవర్, ఆగస్టు 21 :** గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులు జాజిమొగ్గల రమణ, దారపు మాణిక్యం, జాజిమొగ్గలు నూకరాజు, కిరణం పల్లి భూలోకలకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.లక్ష రూపాయల జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 30 నెలలు అదనపు సాధారణ జైలు శిక్షను కూడా విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి హరినారాయణ గురువారం తీర్పు వెలువరించారు.

2015 మార్చి 12వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో చీడికాడ ఎస్సై డి.విశ్వనాధం సిబ్బందితో కలిసి కోనాం గ్రామం బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ వద్దకు పక్కా సమాచారంపై వెళ్లగా అక్కడ నలుగురు జాజిమోగ్గాల రమణ, దారపు మాణిక్యం, జాజిమోగ్గాల నూకరాజు, కిరణంపల్లి భూలోక నాలుగు గొనె బస్తాలు ప్రక్కను పెట్టి కూర్చొని ఉండగా పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 120 కిలోల గంజాయి పట్టుబడింది. దీంతో చీడికాడ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెం.14/2015 నమోదు చేసారు. నిందితులు పాడేరు చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, గూనే బస్తాలు వస్తూండగా పై నలుగురును నిందితులను పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఎస్సై డి.విశ్వనాధం దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ న్యాయస్థానం



నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై విశ్వనాధం, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరావు, చీడికాడ పోలీసులకు మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి ఈ విజయానికి చేసిన కృషికి అభినందనలు తెలిపారు.

# ఈదులబంధ గ్రామంలో హార్టికల్చర్ మొక్కల పరిశీలన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 21:**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన హార్టికల్చర్ పథకంలో భాగంగా మొక్కల నాణ్యతను పరిశీలించే ఉద్దేశ్యంతో గురువారం డాక్టర్. విద్యాసాగర్ పథక సంచాలకులు, అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ పంచాయతీ, ఈదులబంధ గ్రామాన్ని సందర్శించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సహాయ పథక సంచాలకులు లాలం సీతయ్య,హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వరరావు, ఏపీఓ రాంప్రసాద్, ఈసీ రమణ, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.భూమి యజమాని రైతు గేమ్మెలి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కల పెంపక విధానం, నాణ్యత మరియు విస్తీర్ణంపై అధికారులు సమీక్ష నిర్వహించారు.అధికారులు మొక్కల పెంపకానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. పథకం సద్వినియోగంతో రైతులకు ఆదాయ వృద్ధి కలుగుతుందన్న విశ్వాసం వ్యక్తమైంది.

# మృతి చెందిన కెఎస్ఏఆర్ఎన్ కు నివాళులర్పించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే





**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 21 :** పరవాడ మండలం, రావాడ పంచాయతీ, ధర్మరాయుడు పేట గ్రామంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఎస్.ఏ రామయ్య నాయుడు గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి గురువారం ఆయన స్వగృహంలో మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ నివాళులర్పించారు. వారి పిల్లలు, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పారు. వీళ్ళతోపాటు పరామర్శించడంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ఉన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని రామయ్యనాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వై.సి.పి నాయకులు కావలి వాసు, జమ్ముల అశోక్, పల్లా గోవింద్, నందవరపు శ్రీనివాసరావు, పైల అప్పలనాయుడు, కావాలి రాజు, వై.సి.పి ముఖ్య నాయకులు పలువురు పాల్గొన్నారు.

# హైస్కూల్ గ్రౌండ్లో పర్యటించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 21 :** జీవీఎంసీ 92వ వార్డ్, గోపాలపట్నం, హైస్కూల్ గ్రౌండ్లో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రౌండ్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి, పరిశీలించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే తో పాటు కూటమి నేతలు దాడి రమేష్ నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, కొల్లి అప్పారావు, గొంతున శ్రీను, అలజంగి శ్రీను, హేమంత్, జీవీఎంసీ అధికారులు పలువురు పాల్గున్నారు.

# వివిధ అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 21 :**
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ గురువారం సాయంత్రం ఏపీ సచివాల యంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, భూగర్భ జలాల వినియోగం, ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ అప్‌లోడ్, స్వామిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు %ౡ% అమలు, దిగువ కోర్టులలో ఖాళీగా ఉన్న లా ఆఫీసర్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ తరఫున జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పాల్గొని, స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా చేపడుతున్న చర్యలను వివరించారు. కేపీఐ (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) కు సంబంధించిన నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ, ఈపీడీసీఎల్ ఎస్.ఈ., ఐ %ౡ% పిఆర్ డీడీ, సీపీవో, డిపీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# సింహగిరిపై వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 21 :** నమో నరసింహ, దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం, శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం నందు వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన జరిగింది. గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో స్వర్ణ పుష్పార్చన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి, వేద మంత్రాలు, నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణ పుష్పార్చన సేవ నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.



# గంజాయి కేసులో మరో ముగ్గురికి రిమాండ్

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 21 :**సుభాష్‌నగర్‌లో ఆగస్టు 12వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడాదిన్నర చిన్నారి వర్షిత్ మృతి చెందిన ఘటనలో కొత్త మలుపు తిరిగింది. ప్రమాదానికి కారణమైన కారు సీజ్ చేసిన కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు, డిక్కీలో 21 కిలోల గంజాయి గుర్తించడంతో ఈ కేసు లా అండ్ ఆర్డర్ పోలీసుల చేతికి వెళ్లింది. కంచరపా లెం సీఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యా ప్తు ప్రారంభించారు. ఇప్పటికే కారు డ్రైవర్, తమిళనాడుకు చెందిన అర్జునన్ జెమినీ అధ్మృఘం (24)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు గురు వారం మీడియా సమావేశంలో వెల్లడించారు.

ప్రమాద సమయంలో కారులో ఒక మహిళతో పాటు ఇద్దరు యువకులు ఉన్నట్లు గుర్తించడం తో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్ఐ రవికుమార్, ఎస్ఐ సమీర్ విజయవాడ, గుంటూరులో విస్తృతంగా శోధించి ముగ్గురిని పట్టుకున్నారు. హైదరాబాద్‌లో హాస్టల్‌లో ఉంటున్న గుంటూరుకు చెందిన లిచందు అక్షయ గౌతమి (20)లిను విజయవాడ వద్ద, ఒంగోలు ప్రాంతానికి చెందిన పేర్లీ విజయ వర్ధన్ రాజు (25), బాపట్లకు చెందిన షేక్ మహమ్మద్ జాకీర్ (19)ను గుంటూరులో అదుపులోకి తీసుకున్నారు.

సీఐ రవికుమార్ వివరాల ప్రకారం నిందితుడు విజయ వర్ధన్ రాజుపై ఇప్పటికే 11 క్రిమినల్ కేసులు నమోదై ఉండగా, జాకీర్‌పై అనకాపల్లి జిల్లా కోడూరులో ఒక గంజాయి కేసు ఉందని తెలిపారు. ముగ్గురిని రిమాండ్‌కు తరలిం చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబర్చిన ఎస్ఐ రవికుమార్, సమీర్‌లను సీఐ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.




# ప్రతీ విద్యార్థి స్టార్టప్ కంపెనీని పెట్టే దిశగా ఆలోచించాలి

**ఆవిష్కంధ్ర ఇన్నోవేషన్ సారథి సభ్యులు ప్రపున్ ఇల్లపాణి**






**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 21 :** విద్యార్థులు ఒకరి వద్ద ఉద్యోగం చేసే విధంగా కాకుండా తనే పదిమందికి ఉద్యోగాలిచ్చే దిశగా రాణించాలని ఆవిష్కంధ్ర ఇన్నోవేషన్ సారథి సభ్యులు ప్రపున్ ఇల్లపాణి అన్నారు. జీవీఎంసీ, 89 వ వార్డు, నరవ బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఆవిహ్కంధ్ర పేరుతో ప్రపున్ ఇల్లపాణి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన ఆవిష్కరణలు, స్టార్టప్ కంపెనీల నిర్మాణాలపై దృష్టి సారించాలని, దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహాలను కూడా అందిస్తుందని ఆయన అన్నారు. నూతన ఆవిష్కరణలకు తెర లేపుతూ మనం ఒకరి వద్ద పనిచేసే విధంగా కాకుండా మనమే పది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రతీ విద్యార్థి చక్కటి ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కంధ్ర 2025 ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.శ్రీధర్ పట్నాయక్, ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ జోష్ణ కుంచె, మెంటర్స్ శశిరేఖ, కిరణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు, మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

● అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 21 :** ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలియజేశారు. గణేష్ మండపాలు, పందిళ్ళు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేస్తూ, మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు తీసుకువచ్చని, గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా %ట్ట్రజూం://స్త్రుఖఅవంస్త్రబ్ఖిజ. అవ్% క్లిక్ చేసి అనుమతులు పొందాలని, ఈ విధానంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకు అనుమతులు సులభంగా పొందవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

**దరఖాస్తు విధానం చేయు విధానం :**

వెబ్సైటులోకి వెళ్లి %చీవష ూజూజూశ్రీఅఝ్ఞఅశీఅ% క్లిక్ చేయాలి. మొబైల్ నంబర్ ఎంటర్ చేసి %ూూ% ద్వారా వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు విండో ఓపెన్ అవుతుంది. దరఖాస్తు ఫారంలో నమోదు చేయాల్సిన వివరాలు, దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబర్, ఈమెయిల్ అడ్రస్, చిరునామా. అసోసియేషన్/కమిటీ పేరు, గణేష్ మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు. ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో వస్తుందో.. ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు, గణేష్ నిమర్జనం తేది, సమయం, వాహన వివరాలు, దరఖాస్తు సమర్పణ అనంతరం సంబంధిత పోలీసులు ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

**ఎన్ఓసి మరియు క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేయు విధానం :**

కమిటీ సభ్యులు %ట్ట్రజూం://స్త్రుఖఅవంస్త్రబ్ఖిజ.అవ్/ఖజూజూశ్రీఅఝ్ఞఅశీఅగ్ఫ్బం%లోకి వెళ్లి మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ ఓ సి) పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. డౌన్లోడ్ చేసిన ఎన్ఓసి మరియు క్యూఆర్ కోడ్ ను ప్రింట్ తీసి, లేమినేట్ చేసి మండపంలో ఉంచాలని, తనిఖీకి వచ్చే అధికారులు వీటిని పరిశీలిస్తారని తెలిపారు.

**జిల్లా ఎస్పీ విజ్ఞప్తి ::**

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు.

# కుమారి శిరీషకు కారుణ్య నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 21 :** స్థానిక అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటీవల మృతి చెందిన డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వు హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరరావు కుమార్తె కుమారి శిరీషకు జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ హొదాలో కారుణ్య నియామక పత్రంను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగం పట్ల అంకితభావం, నిజాయితీతో కృషి చేస్తూ కుటుంబానికి, పోలీస్ శాఖకు గౌరవం తీసుకురావాలని సూచించారు.

# డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో..

● లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలకు ఉబెర్ డేటా డిస్క్లోజర్ పాలసీపై వర్క్ షాప్



**విశాఖపట్నం, పెన్ పవర్, ఆగస్టు 21 :** విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఉబెర్ డేటా డిస్క్లోజర్ పాలసీ పై వర్క్ షాప్ను గురువారం ఉదయం 10 నుండి 11:30 గంటల వరకు కైలాసగిరి పోలీస్ గెస్ట్ హౌస్లో నిర్వహించబడింది. ఈ వర్క్ షాప్ సమాచార సాంకేతిక విభాగం (ఐటీ కోర్) మరియు సైబర్ నిపుణులైన పోలీసు సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, సబ్-ఇన్స్పెక్టర్, ఇన్స్పెక్టర్ స్థాయి 36 మంది అధికారులకు ప్రత్యేకంగా నిర్వహించబడింది. ఉబెర్ తరఫున ప్రభంజన్ కుమార్ వవిల్ల, మేనేజర్ (పబ్లిక్ సేఫ్టీ లైజాన్, ఇండియా మరియు సౌత్ ఆసియా, మరియు దీపక్ రాజ్, స్పెషలిస్ట్ పబ్లిక్ సేఫ్టీ లైజాన్, ఉబెర్ ముఖ్యంగా పాల్గొన్నారు. వారు ఉబెర్ వారి డేటా డిస్క్లోజర్ పాలసీ, దాని ప్రక్రియలు, లా ఎన్ఫోర్స్మెంట్ కి ఉపయోగపడే రీతులు గురించి వివరణ సమర్పించారు. ప్రత్యేకంగా, నేర సంఘటనల విచారణలో, మొబైల్ లొకేషన్ ఆధారంగా నేరస్థులను గుర్తించడంలో ఉబెర్ డేటా ప్రాముఖ్యత గురించి వివరించారు. లీగల్ ప్రాసెస్, డేటా రిక్వెస్ట్ చేయడం, అందుబాటులో ఉంటే సమాచార రకాలు, ప్రైవసీ పరిరక్షణ వంటి అంశాలపై పైగా చర్చించబడిందన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఐటీ కోర్ మరియు సైబర్ సెల్ పోలీసు సిబ్బంది పాల్గొని, సాంకేతికతపై చురుకైన చర్చలు జరిపారు. ఈ వర్క్ షాప్ ద్వారా పోలీసులు డిజిటల్ ఆధారాలతో నేరాల దర్యాప్తులో మరింత ప్రభావవంతంగా పనిచేయాలని అంతటా ఆశించాము. ఉబెర్ పబ్లిక్ సేఫ్టీ లైజాన్ బృందానికి తమ సహకారం కోసం పోలీస్ శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నది. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు పోలీసుల సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరిచే దిశగా ఎంతో సహాయపడతాయని అన్నారు.

# వైభముగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 21 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# కానిస్టేబుళ్ళుగా ఎంపికైన వారు సర్టిఫికెట్లతో హాజరు కావాలి

గుంటూరు జిల్లా ఎస్పీ యస్. సతీశ్ కుమార్

**గుంటూరు, పెన్ పవర్, ఆగస్టు 21 :** గుంటూరు జిల్లా పోలీస్ శాఖలో సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికైనవారు ఈ ఆగస్టు నెల 23వ తేదిన సర్టిఫికెట్లతో హాజరు కావాలని, గుంటూరు జిల్లా ఎస్పీ యస్. సతీశ్ కుమార్ తెలిపారు. గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్లో అన్ని జిల్లాల నుండి ఎస్సిటి కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, ఎస్సిటి సివిల్, ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్థులు ఈ నెల 23న జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు హాజరుకావాలని, జిల్లా ఎస్పీ, ఆగస్టు 20న ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్లికేషనుతో జతపర్చిన అన్ని ధృవపత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్, గెజిటెడ్ అధికారితో అటెస్టేషను చేయించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలను, నాలుగు పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలను తీసుకుని రావాలని ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను కలిసిన గూడెం కొత్తవీధి బిజెపి నాయకులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 21:**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మొట్టమొదటిసారిగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పర్యటనకు విచ్చేసిన సందర్భంగా, గూడెం కొత్తవీధి మండల బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మండల అధ్యక్షులు కాకూరి శేఖర్ కార్యకర్తలతో కలిసి దుస్సాలువ వేసి, పుష్పగుచ్ఛం అందించి ఆయనను సన్మానించారు. అనంతరం, రాష్ట్ర అధ్యక్షులతో కలిసి మండలంలోని సమస్యలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా ఆర్.వి.నగర్ నుండి పాలగడ్డ వరకు రోడ్డు సమస్యను ప్రస్తావించారు. ఇది దీర్ఘకాలిక సమస్యగా కొనసాగుతోందని, తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ మాధవ్ కి విజ్ఞప్తి చేశారు.అయన స్పందిస్తూ ఆయా విషయాలను సంబంధిత మంత్రులకు తెలియజేస్తానని మాధవ్ హామీ ఇచ్చారు. పివిటిజి తెగలకు తప్పనిసరిగా ఇళ్లను మంజూరు చేయాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ స్పందిస్తూ,అన్ని అర్హులైన ఎస్టీ వర్గాలకు త్వరలోనే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపీటీసీ మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ రీమల రాజేశ్వరి, మండల అధ్యక్షులు కాకురు శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్,బీజేపీ నాయకులు బోండ్ల చిరంజీవి, ఎం.లక్ష్మణరావు, ఎల్.రాము, బి.వెంకట్, కె.రామచంద్ర, కె.కొండబాబు, ఆర్.పాల్, బి.సింహాచలం తదితర నాయకులు పాల్గొన్నారు.

# కేజిహెచ్ లో సికిల్ సెల్ జన్యూ పరీక్షలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు అభినందనయం

● చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం జిల్లా కన్వీనర్ బాకా లవకుశ





**అరకులోయ పెన్ పవర్ 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న అత్యధిక శాతం గిరిజన పిల్లలు,పెద్దల జన్యు పరీక్షల కోసం,వ్యాధి స్థాయిని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ సారధ్యాన నాలుగు కోట్ల రూపాయలతో కేజీహెచ్ ఆసుపత్రిలో మూడు నెలల్లో వైద్య పరీక్షల కేంద్రం సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలపడం అభినందనీయమని చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ బాకా లవకుశ తెలిపారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షా కేంద్రం కేజీహెచ్ లో ఏర్పాటు ఆవశ్యకతపై దీర్ఘకాలిక డిమాండును చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం సారధ్యాన అల్లూరి జిల్లా ఫోరం యావత్ కార్యవర్గ సభ్యులు సేకరించిన వివిధ అంశాలను,అక్కడి పిల్లల వ్యాధి తీవ్రత,వ్యాధి నిర్ధారణకు నోచుకోక దీర్ఘకాలికంగా పడుతున్న అనారోగ్య ఇబ్బందులు,సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టితో పాటు ప్రజా ప్రతినిధుల దృష్టికి వివిధ రూపాల్లో తీసుకెళ్లామని చెప్పారు,సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న ఏఎస్సార్ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల లక్షలాది మంది గిరిజన పిల్లలకు ఈ కేంద్రం ఏర్పాటు ఎంతో ఉపయుక్తంగా మారనున్న తరుణంలో తమ ఫోరం తరపున రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని లవకుశ చెప్పారు.

# జీవో నెం 3 అంశంపై గిరిజన యువత అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

పీవీఎన్ మాధవ్ను కోరిన డాక్టర్ వంపూరి గంగులయ్య





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు /గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 21:**రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ను రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్, పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 3 అంశంపై ప్రత్యేకంగా చర్చించబడింది. గిరిజన ప్రాంతాల్లోని స్థానిక యువతలో నిరుద్యోగం పెరిగిపోతున్నదనీ, దీంతో వారు తీవ్ర నిరాశ, నిస్పృహకు లోనవుతున్నారని డాక్టర్ గంగులయ్య వెల్లడించారు.ఈ సమస్యను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, తగిన న్యాయం జరిగేలా చొరవ చూపాలని పీవీఎన్ మాధవ్ ను కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ,పిఎసిఎస్ చైర్మన్ తల్లే త్రిమూర్తులు,పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, ఏఎంసీ డైరెక్టర్ పాంగి శివాజీ, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్, మండల అధ్యక్షులు మురళీకృష్ణ, అధికార ప్రతినిధి దివ్యలత,జనసేన నాయకులు సాలేబు అశోక్, భూపాల్, సత్యనారాయణ, దేవేంద్ర ప్రసాద్, కొయ్యం ఇమ్మానుయేల్, గబులంగి గణేష్,కళ్యాణ్ చక్రవర్తి జయరాజ్ నాగేశ్వరరావు గూడెం మండల జనసేన పార్టీ నాయకులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. గిరిజన యువత అభ్యున్నతికి, వారి హక్కులను రక్షించేందుకు రెండు పార్టీల నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఓలా, ఉబర్ రాపిడో. తక్షణమే రద్దు చేయాలి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 21 :**విశాఖపట్నం జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11:30 కు ఆర్కె బీచ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆటో స్టాండ్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. కాసుబాబు పాల్గొని మాట్లాడుతూఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక, ఉన్నత చదువులు చదువుకొని వారికి ప్రభుత్వ లు ఉద్యోగాలు కల్పించలేని పక్షంలో ఆటో మోటార్ రంగాన్ని ఎంచుకొని వారి కుటుంబా లతో బ్రతుకు జీవనం సాగిస్తున్నారు. ఆటో కొనుగోలుకు ఫైవేట్ ఫైనాన్స్ వారికి 50,000 వేలు కట్టి ఆటోలు కొనుగోలు చేసి నెలసరి వాయిదాలు సుమారు ఐదు లక్షల వరకు నాలుగు సంవత్సరాల కట్టవలసి వస్తుంది సకాలంలో వాయిదా కట్టకపోతే ఓడీలు మీద ఓడీలు వేసి మరీ ముక్కు పిండి వసూలు చేస్తున్నారు మోటార్ కార్మికులకు జాతీయ బ్యాంకుల ద్వారా డ్వాక్రా మహిళలకు ఇచ్చే విధంగా పావలా వడ్డీకే వాహనాలకు రుణాలు మంజూరు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు పెట్రోలు, డీజిల్, సిఎన్జి గ్యాస్ వాహనా విడిభాగాలు కొనుగోలు ద్వారా టాక్స్ చెల్లిస్తు న్నారు చెల్లిస్తున్న టాక్స్ నుండి వన్ పర్సెంట్ సెస్ వసూలు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆటోమోటా రంగా కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,

ఫిట్నెస్, రిజిస్ట్రేషన్ పర్మిట్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రెన్యువల్ పై పన్నుల ద్వారా ప్రభుత్వానికి సంవత్సరానికి ఆదాయాన్ని సమకూర్చి పెడు తుంటే ఆటో మోటార్ కార్మికుల ఆదాయాన్ని గండి కొట్టే విధంగా ఆగస్టు 15, నుంచి మహిళ లకు ఉచిత బస్సులు సౌకర్యాలు కల్పించడం సంతోషమే రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆటో %ం% మోటార్ కార్మికుల ఆదాయం మెరుగుపడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధిక అపరాధ రుసుముల కింద వసూ ళ్లు చేసే జీవో నెంబర్ 21, 31, గజట్ నోటిఫికేష న్ 894 వెంటనే రద్దు చేయాలి. ఆటో మోటార్ కార్మికులు కొనుగోలు చేసే పెట్రోల్ డీజిల్ సిఎన్జి గ్యాస్ ద్వారా సబ్సిడీ ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు, ఫిట్నెస్ బ్రేక్ రెన్యువల్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలి. వాహనమిత్ర 15 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలి పి,ఎఫ్, ఈ,ఐ,సి, తో కూడిన సంక్షేమ బోర్డు ని ఏర్పాటు చేయాలని.ఆటో %ం% మోటర్ డ్రైవర్లు కు సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ప్రమాదంలో చనిపోతే డ్రైవర్ కు 15 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని. ఫైవేట్ సంస్థల ఓలా, ఉబర్, రాపేడ్, రద్దు చేయాలి ప్రభుత్వమే ఆటో %ం% మోటార్ టాక్సీ, సహకారి యాప్ రూపు పొందించి ఇవ్వాలి.ఆటో మోటర్ వాహనాలకు

నగరంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి.

అర్హులైన డ్రైవర్లకు పక్కా గృహాలు మంజూరు చేయాలి మోటార్ కార్మికుల హక్కులను తక్షణమే అమలు చేయాలి లేని పక్షంలో ఆటో, టాక్సీ,లను ప్రభుత్వం విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి వారి ఆదుకోవాలి డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఆర్కే బీచ్ ఆటో స్టాండ్ ఉపఅధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు. జి .ఈశ్వరరావు, ఎం అప్పన్న , ఎం.ఎ.రాజు, ఆర్. సత్యనారాయణ, పి . చిన్నయ్య.ఆర్ . కార్తీక్ శ్రీను, టి .వర్మ. కె . రాజా.ఎం .నూకరాజు జి.సన్యాసిరావు వంశీ, ఎ.నాయుడు జై సత్తిబాబు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆన్లైన్ లోనే దరఖాస్తులు.

ప్రిన్సిపాల్ చలపతిరావు.




**అరకులోయ పెన్ పవర్ 21:**అరకులోయ మండల కేంద్రం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్లోనే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రథమ సంవత్సరంలో డిగ్రీ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావు గురువారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.బిఎ, బీకాం, బిఎస్సి గ్రూప్ లకు సంబంధించి మొత్తం 420 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. కళాశాలకు మంచి గ్రేడ్ సాధించే దిశగా ముందుకు వెళ్తున్నాం అని, అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది ఉన్నారని ఆయన తెలియజేశారు. డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆగస్టు నెల 26 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. 25 నుంచి 28 వరకు ప్రత్యేక కేటగిరీ విద్యార్థులు, దివ్యాంగులు, ఎన్ సిసి క్రీడలు ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకోవాలి. ఆగస్టు నెల 24 నుంచి 28 వరకు విద్యార్థికి నచ్చిన కళాశాల, నచ్చిన గ్రూపును ఎంపిక చేసుకోవచ్చు. ఆగస్ట్ నెల 31న సీట్లు కేటాయిస్తారు. సెప్టెంబర్ 1 నుంచి తరగతుల ప్రారంభం కానున్నాయినీ. అందుబాటులో ఉన్న కోర్సులు బిఎ లో పొలిటికల్ సైన్స్ హిస్టరీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, బిఎస్సి లో బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మాథ్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయినీ.

కళాశాలలో ఉండే సౌకర్యాలు గ్రంథాలయం, జేకేసి, జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్),కెరియర్ గైడ్ మరుగుదొడ్లు,వసతిగృహ సౌకర్యం, అన్ని రకాల పరికరాలతో కూడిన సైన్స్ ల్యాబ్స్, విశాలమైన తరగతి గదులు, విద్యార్థులకు వైద్య సౌకర్యం కోసం హెల్త్ డిపార్ట్మెంట్ కలదనీ, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సింహాచలం శ్రీ స్వామివారిని దర్శించుకున్న విశాఖ జిల్లా కలెక్టర్



కప్పస్తంభము ఆలింగనము చేసిన జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 21 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా విశాఖ జిల్లా కలెక్టర్ డా.హరీంద్ర ప్రసాద్ గురువారం ఉదయం 11 గంటలకు దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన ఆలయంలో భక్తుల సౌకర్యాలపై క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరము ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణలతో చర్చలు జరిపారు. ?కలెక్టర్ ప్రధానంగా ఆలయంలో మంచినీటి సౌకర్యాలు, టాయిలెట్స్, పరిశు భ్రత, మరియు అన్నప్రసాదం, స్వామివారి ప్రసాదాల నాణ్యత వంటి అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన భక్తులతో నేరుగా మాట్లాడి, ఆలయ సేవలు మరియు సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ?భక్తులకు ప్రసాదాల నాణ్యత మరియు స్వామివారి నిత్య అన్న ప్రసాదము ఎలా ఉందని కలెక్టర్ భక్తులను స్వయంగా అడిగి తెలుసుకోగా, భక్తులు ఆలయ ప్రసాదాలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, స్వామివారి దర్శనానికి పడుతున్న సమయం, ఆలయానికి చేరుకోవడానికి ఉన్న మార్గాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత వంటి విషయాలపై కూడా భక్తుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. భక్తులందరూ ఆలయ యాజమాన్యం కల్పిస్తున్న సౌకర్యాలపై సానుకూలత వ్యక్తం చేశారు.

అంతేకాకుండా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భక్తుల అభిప్రాయాలను తెలుసుకుని, దేవాలయాల్లో మెరుగైన సేవలు అందించే విధానంలో భాగంగానే గురువారం సందర్శన జరిగిందని తెలిపారు. ఆలయ అధికారులకు, భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, పరిశుభ్రత విషయంలో మరింత శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు. ?శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో భక్తులు సంతృప్తికరంగా దర్శనం చేసుకుంటున్నారని భక్తులు చెప్పడం హర్షణీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటన భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడంలో ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. పర్యటన అనంతరము స్వామివారిని దర్శించుకున్నారు. స్థానాచార్యులు డాక్టర్ టిపి రాజగోపాల్ ఆధ్వర్యంలో సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావు, వేద పండితులు ఆలయ అర్చకులు స్వాగతం పలికి, కప్పస్తంభము ఆలింగనము, అనంతరము బేడా మండపము ప్రదక్షిణ, స్వామివారి దర్శనం, తదుపరి వేద పండితుడిచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ పర్యటనలో ఆలయ శానిటేషన్ విభాగము సహాయ కార్య నిర్వహణ అధికారి పంతం శ్రీనివాసరావు ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు, ఎలక్ట్రికల్ ఏఈ తాతాజీ, ఏఈ రవిరాజ్, పిఆర్ఓ నాయుడు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆన్లైన్ లోనే దరఖాస్తులు.

ప్రిన్సిపాల్ చలపతిరావు.



అరకులోయ మండల కేంద్రం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్లోనే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రథమ సంవత్సరంలో డిగ్రీ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావు గురువారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.బిఎ, బీకాం, బిఎస్సి గ్రూప్ లకు సంబంధించి మొత్తం 420 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. కళాశాలకు మంచి గ్రేడ్ సాధించే దిశగా ముందుకు వెళ్తున్నాం అని, అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది ఉన్నారని ఆయన తెలియజేశారు. డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆగస్టు నెల 26 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. 25 నుంచి 28 వరకు ప్రత్యేక కేటగిరీ విద్యార్థులు, దివ్యాంగులు, ఎన్ సిసి క్రీడలు ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకోవాలి. ఆగస్టు నెల 24 నుంచి 28 వరకు విద్యార్థికి నచ్చిన కళాశాల, నచ్చిన గ్రూపును ఎంపిక చేసుకోవచ్చు. ఆగస్ట్ నెల 31న సీట్లు కేటాయిస్తారు. సెప్టెంబర్ 1 నుంచి తరగతుల ప్రారంభం కానున్నాయినీ. అందుబాటులో ఉన్న కోర్సులు బిఎ లో పొలిటికల్ సైన్స్ హిస్టరీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, బిఎస్సి లో బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మాథ్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయినీ.

కళాశాలలో ఉండే సౌకర్యాలు గ్రంథాలయం, జేకేసి, జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్),కెరియర్ గైడ్ మరుగుదొడ్లు,వసతిగృహ సౌకర్యం, అన్ని రకాల పరికరాలతో కూడిన సైన్స్ ల్యాబ్స్, విశాలమైన తరగతి గదులు, విద్యార్థులకు వైద్య సౌకర్యం కోసం హెల్త్ డిపార్ట్మెంట్ కలదనీ, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఎన్ హెచ్ హైవే వాళ్ళ నిర్లక్ష్యం ఒక యువకుడు బలి

**పెన్ పవర్:జి.మాడుగుల అల్లూరి సీతారామరాజు జిల్లా ఆగస్టు( 21)**

పాడేరు జి.మాడుగుల ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి లో ప్రమాద వస్తూ జారి పడి యువకుడు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదం నింపింది.వివరాలు ఇలా ఉన్నాయి. జి.మాడుగుల మండలం కె కోడాపల్లి గ్రామం లో హైవే కోసం నిర్మిస్తున్న బ్రిడ్జి అసంపూర్తిగా రోడ్డుకు అడ్డంగా ఉండిపోవడంతో గురువారం అదే గ్రామానికి చెందిన పలాసి సోమేశ్వర కుమార్ పశువుల తీసుకు వెళ్తూ ఆ బ్రిడ్జి లో ప్రమాదవ సాత్తు కాలి జారి పడిపోయాడు.ఈ హైవే 516 రహదారి పనులు నత్త నడకన సాగుతుండటం తో సుమారు 15 అడుగుల గోతిలో మట్టి పేరుకుపోయి ఇటీవల కురిసిన వర్షాలతో నీళ్ళు నిండిపోయి మూసుకు పోయింది. ఈ బ్రిడ్జి రహదారి పనులు ప్రారంభం నుండి అధ్వానంగా పనులు చేసి మధ్యలో ఆపేసారు. ఈ ఘటనపై సంబంధిత కాంట్రాక్ట్ కు సమాచారం తెలిపిన నిర్లక్షం గా వ్యవహరించడం తో మృతదేహన్ని రహదారిపై ఉంచి నిరసన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు ఈ రహదారిలో ముగ్గురు మృతి చెందడం విషాదం. ఈ ఘటన పై స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు.



## జీవీఎంసీ కౌన్సిల్ హాలును పరిశీలించిన కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 21 :**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ ను పరిశీలించారు.శుక్రవారం నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కార్యదర్శి బి.వి. రమణను ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనకు మొదటి కౌన్సిల్ సమావేశం అయినందున కమిషనర్ కౌన్సిల్ హాల్ లోని సభ్యులు కూర్చునే వరుస క్రమాన్ని, మైక్ సిస్టం, అధికారులు, మీడియా పాయింట్ మొదలైనవి పరిశీలించి, కౌన్సిల్ సమావేశం జరిగే విధానాన్ని కార్యదర్శిని అడిగి తెలుసు కున్నారు. కౌన్సిల్ సమావేశంలో సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే కౌన్సిల్ సమావేశంలో అంశాలకు సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాధానాలతో పాటు తమ వద్ద సంబంధిత దస్త్రాలను సిద్ధంగా ఉండేలా అధికారులకు తెలియజేయాలని కార్యదర్శిని సూచించారు.

# భీమిలి అభివృద్ధికి భారీ ప్రణాళికలు - గంటా

- బీచ్ కోత నివారణకు రూ.210 కోట్లు
- రూ.595 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు
- రూ.292 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్
- భీమిలి నియోజకవర్గం రెండు జోన్లుగా విభజన



**భీమిలి, పెన్ పవర్, ఆగస్టు 21 :**భీమిలి బీచ్ కోత నివారణకు రూ.210 కోట్ల వ్యయంతో రిటైనింగ్ వాల్ సహా రక్షణ చర్యలు చేపడతామని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో నీటి ఎద్దడి నివారణకు రూ.595 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు, మురుగు సమస్యల పరిష్కారానికి రూ.292 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నియోజకవ ర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ.100 కోట్లతో మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నామని చెప్పారు.2014-19లో మంత్రిగా భీమిలి అభివృద్ధికి రూ.4,700 కోట్ల ఖర్చు చేశానని, ఆ స్థాయి అభివృద్ధి కోసం ప్రజలు 2024లో 93 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధింపజేశార ని అన్నారు. త్వరలో "భీమిలి డెవలప్‌మెంట్ ఫోరం"ను ఏర్పాటు చేసి, ప్రతి మూడు నెలల కొకసారి సమావేశమై అభివృద్ధి నిర్ణయాలు తీసుకునేలా చేస్తానని ప్రకటించారు.భీమిలి భవిష్యత్తు దిశగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. 2026 జూన్ నాటికి భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సిద్ధమవుతుందని, పెరిగే ట్రాఫిక్‌ను ఎదుర్కొనేం దుకు భీమిలి-తగరపువలస రోడ్డును 150 అడుగులకు విస్తరించేందుకు ఆర్డీపీ సిద్ధం చేశామని తెలిపారు. ఈ రోడ్డులో స్థలం కోల్పోయే వారికి టీడీఆర్‌తో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలంటూ మేయర్‌కు సూచించానని చెప్పారు.ప్రభుత్వం భీమిలిని రెండు జోన్లుగా విభజించేందుకు అంగీకరించిందని, రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని కూడా ప్రతిపాదించామని వివరించారు.గోస్తనీలో చెక్‌డ్యామ్ నిర్మాణం ద్వారా వాటర్ రీచార్జ్ సాధ్యమని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ, అదానీ డేటా సెంటర్ వంటి ఐటీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తే, లక్ష మందికి ఉపాధి కలుగుతుందని గంటా చెప్పారు. భీమిలి,విజయనగరం మధ్య బస్సులను నడిపేలా ఆర్టీసీ అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

## తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి ధర్నా



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 21** :ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో లో అమలాపురం మండలం తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి విన్నపత్రం సమర్పించారు.

ఈకార్యక్రమంలో అంగన్వాడీ మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి,ఎఫ్ ఆర్ ఎస్ రద్దుచేయాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని,అఖిల భారత పిలుపులో భాగంగా అమలాపురం ప్రాజెక్ట్ పరిధిలో మూడు మండలాలు నిరసనలు జరిగాయి. అంగనవాడి వర్కర్స్ సంబంధించి న్యాయమైన డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదు.ఈ కాలంలో పనిభారం పెరిగింది.42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలుపెంచుతామని మినిట్స్ ఇచ్చారు.అయినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదు.అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణట్రాక్టరు, బాలసంజీవిని యాప్పు అమలుకు సపోర్ట్ చేయటంలేదు లబ్ధిదారులు కు పోటోక్యాప్చర్, ఓటిపి, ద్వారా నే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరుకులు అన్ని ఒక్కసారి గా రావటంలేదని, నెట్ సిగ్నలేకపోవడం ,సర్వర్లు పనిచేయకపోవడంవలన లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

యాప్ లు అన్ని కలిసి ఒక యాప్ గా మార్పుచేయాలని, ఇన్, అవట్ రద్దు చేయాలని, సెంటరు నిర్వహణకు ట్యాబుల్ ఇవ్వాలని 5జి నెట్ ఇవ్వాలని ,ప్రధాన మంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలు అప్పగించరాదని తెలిపారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, మినీలును మెయిన్ వర్కర్లు గా మార్చుతూ జీవో ఇవ్వాలని, గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లు ప్రమోషన్ లకు గైడ్లైన్స్ రూపొందించాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కలగజేసుకుని అంగన్వాడీ యూనియన్స్ రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అమూల్య, దుర్గ, పార్వతి, మణి మాల,విజయ ఉమా తదితరులు నాయకత్వం వహించారు.

## ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం.





- ఎక్కడ విధులు నిర్వర్తించినా వృత్తికి వన్నె తేవాలి.
- లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి,ఎంపీటీసీ నాగమణి,
- మాజీ సర్పంచ్ రఘునాథ్

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 21:-** ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, ఉద్యోగులు బదిలీపై ఎక్కడకు వెళ్లిన చేపట్టిన వృత్తికి వన్నె తేవాలని ఆంధ్ర కశ్మీర్ లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి, మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్ అన్నారు. లంబసింగి గ్రామ పంచాయతీ సచివాలయ ఉద్యోగులుగా విధులు నిర్వర్తించి వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన సచివాలయ ఉద్యోగులకు గురువారం ఆ పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు ముందుగా బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లుగా సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు ఎన్నో సేవలు అందించిన సచివాలయ సిబ్బంది బదిలీ కావడం బాధాకరమైనప్పటికీ, ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు. ఉద్యోగం పొందిన నాటి నుండి బదిలీ అయిన నాటి వరకు తమ పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలకు అనేక సేవలు అందించిన సచివాలయ ఉద్యోగులు సాధారణ బదిలీలలో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీ కావడం బాధాకరమే అయినప్పటికీ ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో ప్రజలకు సేవలు అందించేందుకు ఉద్యోగులకు బదిలీలు సువర్ణ అవకాశం అన్నారు. ఇక్కడ విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందినట్లే, బదిలీ అయిన చోట కూడా ప్రజలకు మంచి సేవలు అందించి మంచి గుర్తింపుతో ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా బదిలీపై ఇక్కడకు వచ్చిన వారు కూడా ఈ సచివాలయ పరిధిలోని ప్రజలకు మంచిగా సేవలు అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు దేపూరు గిరిబాబు, పీసా కమిటీ కన్వీనర్ సరమండ నాగరాజు, వైకాపా సీనియర్ నాయకుడు రావుల నూకరాజు, గ్రామ పెద్దలు, సచివాలయ ఉద్యోగులు, బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ వంతల బాబురావు పార్టీని వీడడం విచారకరం

**పార్టీ కోసం కష్టపడిన సీనియర్లకు అధికప్రాధాన్యత ఇవ్వాలి**

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏజెన్సీలో చాలా బలంగా ఉంది**

**రాష్ట్ర గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 21 :-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల్లో ఒకరైన, మాజీ ఎంపీపీ వంతల బాబురావు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం విచారకరమని రాష్ట్ర గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కొంతమంది స్వార్ధపరులైన మాజీ ప్రజాప్రతినిధుల కారణంగా పార్టీ సీనియర్ నాయకులను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది సామాన్య ప్రజలకు, వివిధ సామాజిక వర్గాలకు గుర్తింపు ఇచ్చిందని, అందులో భాగంగానే వంతల బాబురావును ఎంపీపీగా చేసిందని సుధాకర్ గుర్తు చేశారు. బాబురావు 2009లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకా స్థాపించబడనప్పుడే, 'జగన్ బ్రిగేడ్' అనే పేరుతో తమతో కలిసి పనిచేశారని ఆయన పేర్కొన్నారు. ఆనాటి తమ కృషి వల్లే ఈరోజు ఏజెన్సీలో ముగ్గురు ఎమ్మెల్యేలు వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చారని ఆయన వివరించారు. గత రెండు నెలలుగా బాబురావు తనతో కూడా దూరంగా ఉంటున్నారని, బహుశా అందుకే ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని సుధాకర్ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని, ఏజెన్సీలో పార్టీని ఎవరూ ఓడించలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ పెద్దలు ఇప్పటికైనా గతంలో జరిగిన పొరపాట్లను సమీక్షించుకుని, పార్టీ కోసం కష్టపడిన సీనియర్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.



## పాడేరు లో ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత. తనిఖీలు







**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 21:** అల్లూరి.జిల్లా పాడేరు లో గురువారం పలు రెస్టారెంట్స్. బేకరీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హొటళ్ళు, ఐస్ క్రీమ్ సెంటర్స్, బేకరీ లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు పాడేరు ఆహార భద్రత అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా పీఎంఆర్సి జంక్షన్ లో వి రెస్టారెంట్. కంప్లెక్స్ వద్ద ఉన్న సాయిరాం పార్లర్. బేకరీ లలో తనిఖీలు చేసిన అధికారులు కిచెన్ లో బొద్దింకలు. ఈగలు ఉన్నట్లు. కొన్నిచోట్ల అపరిశుభ్రంగా వంట సామాగ్రి ఉన్నట్లు అధికారులు గుర్తించి కొందరికి నోటీసులు జరిసేశామని. వి రెస్టారెంట్ లో భీరియాని. సాయిరాం పార్లర్లో కర్రీ శాంపిల్ తీసి ల్యాబ్ కు పంపించామని, నాణ్యత ప్రమాణాలు పాటించని అయ్యంగారి బేకరీ నోటీసులు ఇచ్చామని ఫుడ్ సేఫ్టీ అధికారి వేణుగోపాలరావు తెలిపారు.

## జీకే వీధి పీహెచ్‌సీలో టిబి ముక్త్ భారత్ అభియాన్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు టీబీ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సామాన్య ప్రజలతో పాటు గరిష్ఠంగా ప్రభావితులయ్యే (వల్నరబుల్) జనాభాకి టిబి స్క్రీనింగ్ నిర్వహించారు. వల్నరబుల్ జనాభాలో ఈ క్రింది వర్గాల వారు పాల్గొన్నారు:60 ఏళ్లు పైబడిన వారు,డయాబెటిక్ పేషెంట్లు,ధూమపానం చేసే వారు,మద్యం సేవించే వారు,అధిక బరువు లేదా తక్కువ బరువు ఉన్న వారు.గత 5 సంవత్సరాలలో టిబి బారినపడినవారు మరియు వారి పరిచయులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో లక్షణాలు ఉన్న వారికి స్పుటమ్ టెస్ట్ నిర్వహించగా, లక్షణాలు లేనివారికి ఎక్స్‌రే ద్వారా పరీక్షలు చేపట్టారు. లక్ష్యంగా పెట్టుకున్నవారి అందరికీ టిబి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రుషశ్రీ,ఎంహెచ్ఈఓ వెంకటేష్,హెచ్వీ ఎర్రయమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్, ఎస్‌టిఎస్ అశోక్, ఎస్‌టిఎల్ఎస్ అవరావు పాల్గొన్నారు.ప్రజలలో టిబిపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం.

## ఉత్తమ సేవలకు ప్రత్యేక గుర్తింపు "సేవా రత్న అవార్డు"

హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శుభ



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 21:-**తోడు" ట్రస్ట్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు, బిజెపి నేత స్వర్గీయ లోకుల గాంధీ నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన శరబన్నపాలెం లో గురువారం ఆయన వర్ధంతి కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.

ఉత్తమ సేవలకు గుర్తింపుగా సేవ రత్న అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాంగు శుభ (చిన్ని) అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అదే క్రమంలో పదవ తరగతి లో మండలానికి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున తోడు సేవా ట్రస్ట్ ద్వారా నగదును బహుమతిగా అందజేశారు. 11 మండలాల ఆలయ అర్చకులను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కి చెందిన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో లోకుల గాంధీ అభిమానులు, శరబన్నపాలెం పరిసర గ్రామాల ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.